APMUL003-48/01/1/2006-TC August 2007

## ఖుర్‌ఆన్ ప్రచురణ కొరకు విన్నపం

అల్లాహ్ దయవల్ల అనువాదం, వ్యాఖ్యానాల రూపంలో, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో 30 భాగాలుగా ఖుర్‌ఆన్ ప్రచురించడం జరిగింది. ఇప్పుడు ఈ 30 భాగాలను ఒకే సంపుటంలో చేర్చవలసి ఉంది. తెలుగు భాషలో ఖుర్‌ఆన్ ఒకే సంపుటం గల 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. ఉర్దూలో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది, ఇంగ్లీషులో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. వీటిలో ఒక భాగం ప్రచురించడానికి 20,000 ఖర్చు అవుతుంది. 30 మంది కలస్తే తెలుగు భాషలో, ఒకే సంపుటంలో ఖుర్‌ఆన్ మొత్తం ప్రచురించడం సాధ్యం అవుతుంది. ఇది సదఖెజారియగా పరిగణించ బడి ఎల్లప్పుడు పుణ్యం లభించే మార్గంగా ఏర్పడుతుంది. ఈ సదావకాశాన్ని వినియేగించుకోవలసిందిగా విన్నవించుకుంటున్నాము.

మా వద్ద ఖుర్‌ఆన్ అనువాదం,
ప్రామాణిక వ్యాఖ్యానాలు 30 విడిభాగాల రూపంలో లభిస్తున్నాయి.

| | | |
|---|---|---|
| **తెలుగు 30 భాగాలు** | - | **రూ. 300/-** |
| **ఉర్దూ 30 భాగాలు** | - | **రూ. 300/-** |
| **ఇంగ్లీష్ 30 భాగాలు** | - | **రూ. 400/-** |

Contact Address :-

**FIKRE AKHIRATH**
(TELUGU MONTHLY)
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

Rs.10/-

K2224/PRESS 5B/105/06-07

సంచిక నెం. 3 ఆగస్టు 2007

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

فکرِ آخرت

Reg. No. 2164

**చీఫ్ ఎడిటర్**

ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ 9868752878

ప్రకాశకులు

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

Contact Address :
MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

సంచిక నెం. 3 ఆగస్టు 2007

మాస పత్రిక

# ఫిక్రె ఆఖిరత్

(పరలోకచింత)

# فکرآخرت

Reg. No. 2164


**చీఫ్ ఎడిటర్**

ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
9866752878



ప్రకాశకులు

**ఇదార ఫిక్రె ఆఖిరత్**



Contact Address :

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P. **Phone : 94407 24403**

APMUL003-48/01/1/2006-TC August 2007

## ఖుర్ఆన్ ప్రచురణ కొరకు విన్నపం

అల్లాహ్ దయవల్ల అనువాదం, వ్యాఖ్యానాల రూపంలో, తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషలలో 30 భాగాలుగా ఖుర్ఆన్ ప్రచురించడం జరిగింది. ఇప్పుడు ఈ 30 భాగాలను ఒకే సంపుటంలో చేర్చవలసి ఉంది. తెలుగు భాషలో ఖుర్ఆన్ ఒకే సంపుటం గల 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. ఉర్దూలో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది, ఇంగ్లీషులో 5000 కాపీలు ప్రచురించటానికి 6,00,000 ఖర్చు అవుతుంది. వీటిలో ఒక భాగం ప్రచురించడానికి 20,000 ఖర్చు అవుతుంది. 30 మంది కలస్తే తెలుగు భాషలో, ఒకే సంపుటంలో ఖుర్ఆన్ మొత్తం ప్రచురించడం సాధ్యం అవుతుంది. ఇది సదఖెజారియగా పరిగణించ బడి ఎల్లప్పుడు పుణ్యం లభించే మార్గంగా ఏర్పడుతుంది. ఈ సదావకాశాన్ని వినియేగించుకోవలసిందిగా విన్నవించుకుంటున్నాము.

మా వద్ద ఖుర్ఆన్ అనువాదం,
ప్రామాణిక వ్యాఖ్యానాలు 30 విడిభాగాల రూపంలో లభిస్తున్నాయి.

తెలుగు 30 భాగాలు - రూ.300/-
ఉర్దూ 30 భాగాలు రూ.300/-
ఇంగ్లీషు 30 భాగాలు - రూ.400/-

Contact Address :-
FIKRE AKHIRATH
(TELUGU MONTHLY)
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

Rs.10/-

K2224/PRESS 5B/105/06-07

# ★ సంపాదకీయం ★

ప్రస్తుతకాలంలో ముస్లిం సమాజానికి అతిపెద్ద సమస్య వచ్చిపడింది. అదేమిటంటే దాని చిత్రాన్ని అందవికారంగా, అసహ్యంగా, కుట్రలద్వారా ప్రాపగండాలద్వారా పరిచయం చేయడం జరిగింది. దీనికారణంగా ఇతరులు కూడాదీని దగ్గరకు రావడానికి వెనుకాడుతున్నారు. ముస్లిముల్లో ప్రతి ఒకరు ఉగ్రవాదులా, క్రూరుల్లా కనబడుతున్నారు. ప్రపంచానికి వారి వల్ల ఏదో పెద్ద ఆపద పొంచి ఉన్నట్లు అనుమానం చోటుచేసుకుంది మరి ముస్లిములు ఉగ్రవాదులుకానప్పుడు మంచి పౌరులని నిరూపించుకోవాలి.

సంభాషణ ఒక ముస్లింతో జరుగుతుంది కాని, ఇస్లామ్‌ను దాని బోధనలను, ముస్లిం సమాజాన్ని విమర్శలకు గురి చేయడం జరుగుతుంది అంటే ఇస్లామ్ మతమే వారిని అలా తయారు చేసినట్లు భావించబడుతుంది. ఇంత పెద్ద ప్రాతి పదికన, ఇంత పెద్ద ఎత్తున ఇస్లామ్‌ను విమర్శించడం చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదు.

అయితే ఇస్లాం శాంతి, ప్రేమ, సోదరభావం, సమానత్వం వైపు ఆహ్వానిస్తుంది. ఇస్లాం మానవులందరినీ సోదరుల్లా మెలగాలని బోదిస్తుంది. ఇస్లాం వెలుగు వ్యాపిస్తే అజ్ఞాన చీకటి తొలగి పోతుంది. అందుకు ముస్లిములు ప్రత్యేక పాత్ర వహించవలసి ఉంటుంది. ముస్లిములు తమ ప్రవర్తన, ఆచరణ, సద్గుణాలు, నడవడి ప్రదర్శించి ఇస్లామ్ బోధనలను, గొప్పతనాలను, ప్రత్యేకతలను, లాభాలను ప్రజలకు తెలియ పరచాలి ఇస్లాం మాత్రమే శాంతి భద్రతలను ప్రసాదిస్తుందని అన్నిరకాల ప్రచారసాధ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాలి. ఇతరులు ఇస్లాం అంటే ఇంతగొప్పదా? అన్నట్టు ముస్లిములు మలచుకోవాలి. మరో విషయం ఏమిటంటే ప్రతి జాతిలో దుర్మార్గులు ఉండనే ఉంటారు వారివల్ల ఆజాతి మొత్తాన్ని అప్రతిష్టపాలు చేయడం సరికాదు.

## సూరహ్ ఫాతిహా

(١) سُورَةُ الْفَاتِحَةِ مَكِّيَّةٌ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۝١ الرَّحْمٰنِ
الرَّحِيْمِ ۝٢ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۝٣
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۝٤
اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۝٥ صِرَاطَ
الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ
الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۝٧

**అనువాదం:-** అనంత కరుణామయుడు అపారకృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను. సకల స్తోత్రాలూ సకల లోకాలకు ప్రభువయిన అల్లాహ్‌కే చెందుతాయి. అయన అత్యంత కరుణాయుడు అపారకృపాశీలి. తీర్పుదినానికి యజమాని మేము నిన్నే ఆరాధిస్తున్నాము ఇంకా నిన్నే సహాయం కోరుతున్నా నీవే సన్మార్గం చూపించు నీవు అనుగ్రహించిన వారి మార్గాన్నే మాకు చూపు. నీ ఆగ్రహానికి గురైన వారి మార్గాన్నీ, పెడదారి పట్టిన వారి మార్గాన్నీ కాదు.

**వివరణ :** దీన్ని సూరహ్ ఫాతిహ్ అని ఎందుకు అంటారంటే దివ్య ఖుర్‌ఆన్‌లో ఇది ముందుగా వచ్చింది కనుక దీనిని ఫాతిహా సూరా అని అంటారు. ఇది మక్కాలో అవతరించబడింది ఇందులో 7 అయతులు (వాక్యాలు) ఉన్నాయి. ఖుర్‌ఆన్ బోధనల సారం దీనిలో ఉంది గనుక సూరయె ఫాతిహాని ఉమ్ముల్ (ఖుర్‌ఆన్‌కు మూలం) ఖుర్‌ఆన్ అనికూడా అంటారు.

## సూరహ్ ఫాతిహా ప్రత్యేకత

ఒకసారి హజ్రత్ ఉబయ్ బిన్ కాబ్ (రజి). దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం



ఎదుట సూరయె ఫాతిహా పఠించగా, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. ఎవరి చేతుల్లోనైతే నా ప్రాణాలు ఉన్నాయో, ఆయన సాక్షిగా, ఇటువంటి శ్రేష్ఠమయిన సూరా ఖుర్‌ఆన్‌లో తప్పు ఇలా తౌరాత్, ఇంజీల్, జబూర్‌లలో కూడా అవతరింపబడలేదు. అది సబహుల్ మసానీ (ఏడు ఆయత్‌లు గలది) మరియు అల్లాహ నాపై అవతరింపచేసిన దివ్య ఖుర్‌ఆన్, అంటే ఫాతిహ సూరా అన్నమాట. (అహ్మద్)

**సూరతుస్సలాత్ :** సూరయె ఫాతిహాకు సూరతుస్సలాత్ అనే పేరు కూడా ఉంది. అంటే నమాజ్ కోసం తప్పనిసరి. అయిన సూరా సూరయె ఫాతిహా లేనిదే ఎవరి నమాజ్ సక్రమం కాజాలదు. ఇమామ్ మరియు ముఖ్తదీలు అందరూ ఫాతిహా సూరా పఠించడం తప్పనిసరి. ఖాల రసూలుల్లాహి "లా సలాత లి మల్లమ్ యఖ్‌రఅ ఫాతిహతిల్ కితాబ్ (బుఖారీ) దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు. సూరయె ఫాతిహా పఠించని వాని నమాజ్ అంగీకరించబడదు. హజ్రత్ ఉబాద బిన్ సామిత్ (రజి) ఉల్లేఖనం ప్రకారం. దైవప్రవక్త (స) ఫజర్ నమాజ్ చేయిస్తుండగా, అయన (స) కు ఖిరాత్ (పఠనం) లో ఇబ్బంది కలుగసాగింది. (ఎందుకంటే అనుచరులు (రజి) అయన వెనుక పఠిస్తున్నారు). నమాజు ముగించుకొని అయన (స) తనఅనుచరులన ఇలాఅడిగారు, "మీరు ఇమామ్ వెనుక, పఠిస్తున్నారా?" అందుకు వారు అవును. అని అన్నారు.

దైవప్రవక్త (స) అనుచరు (రజి)లతో అన్నారు. మీరు ఇమామ్ వెనుక ఏమీ చదువకండి. అయితే సూరయె ఫాతిహా మాత్రం తప్పక పఠించండి ఎందుకంటే ఫాతిహాసూర చదవనిదే ఎవరి నమాజు సక్రమం కాదు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. "ఎవరయితే నమాజ్ చేశారో, అందులో ఉమ్ముల్ ఖుర్‌ఆన్ అంటే ఫాతిహా సూరా పఠించకపోతే అ నమాజు నాసిరకం. నాసిరకం, నాసిరకం ఇంకా అసంపూర్ణము."

మేము ఇమామ్ వెనుక ఉన్నప్పుడు ఏమిచెయ్యాలి? అని హజ్రత్ అబూ హురైరా (రజి) ను అడగగా అయన, జవాబిచ్చారు, మీరు మనసులో ఫాతిహాసూరా చదువుకోండి. ఎందుకంటే అల్లాహ్ ఇలా అదేశించినట్లు, దైవప్రవక్త (స) ద్వారా నేను విన్నాను.

నేను నమాజ్‌ను నాకూ నా దాసునికీ చేరిసగం పంచివేశాను. నా దాసుడు

అల్‌హమ్దులిల్లాహి రబ్బిల్ ఆలమీన్ అన్నప్పుడు అల్లాహ్ దానికి బదులిస్తాడు. హమిదనీ అబ్దీ నాదాసుడు నా స్తోత్రం చేశాడు. దాసుడు అర్రహ్మానిర్రహీమ్ అని అన్నపుడు అసనా అలయ్య అబ్దీ, అని అంటాడు. దాసుడు మాలికి యౌమిద్దీన్ అని అన్నప్పుడు, నా దాసుడు నా ఘనతను వెల్లడించాడు అని అల్లాహ్ బదులిస్తాడు. దాసుడు ఇయ్యాక నాబుదు వ ఇయ్యాక నస్తయీన్ అని అన్నపుడు అల్లాహ్ జవాబిస్తాడు. హాజాబైనీ వ బైనఅబ్దీ వల్ అబ్దీ మాసఅల్ ఈ ఒప్పందం నాకూ నా దాసుని మధ్య ఉన్నది. నా దాసుడు అడిగినదంతా అతడి కొసం ఉంది. అని అల్లాహ్ బదులిస్తాడు. దాసుడు ఇహ్ దినస్ సిరాతల్ ముస్తఖీమ్ సిరా తల్లజీన అన్ అమ్‌త అలైహిమ్ అన్నపుడు అల్లాహ్ బదులిస్తాడు. హాజలి అబ్దీ వలి అబ్దీ మాసఆల్ ఇది నా దాసుడి కోసమే. ఇంకా నా దాసుడు అడిగినదంతా అతడికి లభిస్తుంది. అమీన్ : అంగీకరించు. (ముస్లిం)

ఫాతిహాసూరా చివరలో అమీన్ అని పలికే విషయంలో ప్రవక్త (స) గట్టిగా తాకీదు చేశారు. దాని శ్రేష్ఠతను వివరించారు కనుక ఇమామ్ మరియు ముఖ్తదీలు ప్రతి ఒక్కరూ ఆమీన్ అని వలకాలి. దైవప్రవక్త (స) (జహరీ నమాజ్‌లలో) బిగ్గరగా అమీన్ అని పలికేవారు. సహబాలుకూడా వలికేవారు మస్జిదె నబవీ (స) ప్రతిధ్వనించేది. (ఇబ్నెమాజ – బుఖారీ) కాబట్టి బిగ్గరగా అమీన్ పలకటం సున్నతె రసూల్ (స) మరియు సహాబాల విధానం, అమీన్ అంటే అర్థం స్వీకరించు అంటే ఓ అల్లాహ్ మేము చేసిన దుఆను స్వీకరించు.

సూరయె ఫాతిహాకు సూరతుష్షిఫా అనే పేరు కూడా ఉంది. దారమిలో హజ్రత్ అబూసయీద్ ఖుద్రీ (రజి) ఉల్లేఖనంలో సూరయె ఫాతిహా అన్నిరకాల విషాలకు విరుగుడు అని ఉంది. ఇంకా ఆ సూరాకు సూరతుర్రొఖయ్య అనే పేరు కూడ ఉంది. హజ్రత్ అబూసయీద్ (రజి) పాముకాటుకు గురయిన వ్యక్తిపై ఫాతిహా సూరా పఠించి ఊదగా అతడు స్వస్థుడయ్యాడు, (తఫ్సీర్ ఇబ్నెకసీర్) సూరయె ఫాతిహా ఒక దుఆ (ప్రార్థన) బఖరా సూరా నుండి అన్నాస్ వరకు పూర్తి ఖుర్‌ఆన్ అ దుఆకు జవాబు. ఇహ్ దినస్సిరాతల్ ముస్తిఖీమ్ ఓ ప్రభూ! మాకు సన్మార్గం చూపు అన్నదే దుఆ సన్మార్గంలోని సుగుణం ఏమంటే దానిద్వారా ఇహలోకంలో విజయం లభిస్తుంది. పరలోకంలో ముక్తి లభిస్తుంది.



## హదీసు పాఠం

1. అబూ హురైరహ్ అబ్దుర్రహ్మాన్ బిన్ సఖర్ (రజి ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ఉపదేశించారు! అల్లాహ్ మీ శరీరాలను, మీ ముఖాలను చూడడు ఆయన మీ అంతరంగాలను, అచరణలను మాత్రమే చూస్తాడు. (ముస్లిం)

٧ - وَعَنْ أَبِي هُرَيْرَةَ عَبْدِ الرَّحْمٰنِ بْنِ صَخْرٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «إِنَّ اللهَ لَا يَنْظُرُ إِلَى أَجْسَامِكُمْ، وَلَا إِلَى صُوَرِكُمْ، وَلَكِنْ يَنْظُرُ إِلَى قُلُوبِكُمْ وَأَعْمَالِكُم» رَوَاهُ مُسْلِم.

<u>ముఖ్య విషయాలు :-</u> పై హదీసు ద్వారా కూడా చిత్తశుద్ధి స్వచ్ఛ సంకల్పాల ప్రాముఖ్యత వెల్లడవుతోంది. కనుక ప్రతి సదాచరణలోనూ వీటిని దృష్టిలో పెట్టుకొవటం చాలా అవసరం. అచరణల్ని పాడుచేసే విషయాల నుండి అంతరంగాన్ని కాపాడుకోవాలి. ఉదాహరణకు ప్రదర్శనాబుద్ధి పరులకు చూపించి సత్కర్మలు చేయాలనే కోరిక, ప్రాపంచిక వ్యామోహం ఇత్యాది నీచమైన స్వర్థపూరిత భావాల నుంచి మనసును రక్షించుకోవాలి. హృదయాల స్థితి అల్లాహ్‌కు మాత్రమే తెలుసు కనుక అచరణల నిజ స్వరూపం ఏమిటో ప్రళయదినానే తెలిసి వస్తుంది. అప్పుడు దేవుని సన్నిధిలో వాటికి మంచి లేదా చెడు ప్రతి ఫలం లభిస్తుంది. ప్రపంచంలో మాత్రం వ్యవహారం మనిషి బాహ్య అచరణల అధారంగానే జరుగుతుంది. అతని అంతరంగ స్థితిని అల్లాహ్‌కు వదలి పెట్టడం జరుగుతుంది.

2. హజ్రత్ అబూ మూసా అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ అష్‌అరీ (రజి) కథనం : ఒకసారి దైవప్రవక్త (స) ను "ఒకడు తన శూరత్వాన్ని ప్రకటించుకోవడానికి, మరొకడు తన వంశ ప్రతిష్ఠను చాటుకోవడానికి, ఇంకొకడు పరుల మెప్పు పొందడానికి, పోరాడుతున్నారు. అయితే ఈ ముగ్గురిలో ఎవరు దైవ మార్గంలో పోరాడుతున్నట్లు?" అని ప్రశ్నించడం జరిగింది. అందుకాయన "దైవహక్కు (దైవధర్మం) ఉన్నతి కోసం పోరాడిన వాడు అల్లాహ్ మార్గంలో పోరాడినట్లు పరిగణించడం జరుగుతుంది." అని సమాధానమిచ్చారు. (బుఖారీ – ముస్లిం)

٨ - وَعَنْ أَبِي مُوسَى عَبْدِ اللهِ بْنِ قَيْسٍ الأَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: سُئِلَ رَسُولُ اللهِ ﷺ عَنِ الرَّجُلِ يُقَاتِلُ شَجَاعَةً، وَيُقَاتِلُ حَمِيَّةً، وَيُقَاتِلُ رِيَاءً، أَيُّ ذَلِكَ فِي سَبِيلِ اللهِ؟ فَقَالَ رَسُولُ اللهِ ﷺ: «مَنْ قَاتَلَ لِتَكُونَ كَلِمَةُ اللهِ هِيَ العُلْيَا فَهُوَ فِي سَبِيلِ اللهِ» مُتَّفَقٌ عَلَيْهِ.

**ముఖ్య విషయాలు :–** దేవుని సన్నిధిలో ఆచరణల్ని మంచిసంకల్పాల ఆధారణగా పరికించడం జరుగుతుంది. కనుక అయన సన్నిధిలో దైవధర్మ ఔన్నత్యంకోసం పోరాడినవాడే వాస్తవానికి యోధుడనిపించుకోవటానికి అర్హుడు. అయితే ఇది అంతరంగంతో ముడిపడ్వుఉన్న విషయం. మనుషులు దేనిని పసికట్టలేదు. కనుక ధర్మయుద్ధ రంగంలో హతుడైన ప్రతి ముస్లింమూ షహీద్ (అమరగతుడు) గానే పరిగణించడం జరుగుతుంది. గుండెలోని పట్టును ఎరిగినవాడు అల్లాహ్‌యే గనక అతని సుకల్ప వ్యవహారం అయనకే వదలి వేయడం జరిగింది.

---

## షాబాన్ మూఢా చారాలు (బిద్అత్‌లు)

اَلْحَمْدُ لِلّٰهِ وَحْدَهُ ، وَالصَّلَاةُ وَالسَّلَامُ عَلىٰ مَنْ لاَ نَبِيَّ بَعْدَهُ، اَمَّا بَعْدُ:

**నా ప్రియ ముస్లిమ్ సోదరులారా!** అల్లాహ్ (త) తన అంతిమ, ప్రియ ప్రవక్త ద్వారా ఇస్లామ్ ధర్మాన్ని పరిపూర్తిగా వించాడని ప్రతి ముస్లిమ్ దృడ సమ్మకం కలిగి ఉండాలి మన ప్రవక్త (స) తన అనుచర సంఘానికి అన్నీ రకాల ఆరాధనలను, ప్రార్ధనలను, సత్కార్యాలను బోధించారు. అదే విధంగా మంచీ చెడులన్నిటి పట్ల తన అనుచర సంఘానికి విశదపరిచారు.

**అల్లాహ్ ఆదేశం :–**

﴿يَا أَيُّهَا الرَّسُوْلُ بَلِّغْ مَا أُنْزِلَ إِلَيْكَ مِنْ رَبِّكَ وَإِنْ لَمْ تَفْعَلْ فَمَا بَلَّغْتَ رِسَالَتَهُ، وَاللّٰهُ يَعْصِمُكَ مِنَ النَّاسِ إِنَّ اللّٰهَ لاَ يَهْدِي الْقَوْمَ الْكَافِرِيْنَ﴾ (المائدة:٦٧)

ఓ ప్రవక్తా! ఏది ఏమైనా నీ ప్రభువు నుండి నీపై తవతరించబడిన బోధనలు వారికి అందజేస్తూ ఉండు. ఒక వేళ నీవు అలా చేయకపోతే దౌత్యబాధ్యతను నీవు నెరవేర్చనట్టే. ఈ విధి నిర్వహణలో దేవుడే నిన్ను ప్రజల కీడునుండి రక్షిస్తాడు. సత్య తిరస్కారులకు అల్లాహ్ (త) ఎన్నటికీ సన్మార్గం చూపడు. (67-5)

**మిత్రులారా!** ప్రవక్త ముహమ్మద్ (స) పంపబడ్డారు కానీ ఆయన కొన్ని విషయాలను బోధించలేదని, ఆయన ఉపదేశాల్లో కొరత ఉందని, ఆయన ఇచ్చిన ఆదేశాలు అసంపూర్తిగా ఉన్నాయని ఎవరైనా భావిస్తే, ప్రవక్త (స) తన బాధ్యతను సరిగా నిర్వర్తించలేదని ఆరోపిస్తున్నా రన్నమాట. అల్లాహ్ (త) మనల్ని దీన్నుండి రక్షించుగాక! ఇటువంటి వ్యక్తి నివాసం ఏమవుతుందో బుద్ధి, జ్ఞానం గల ప్రతి వ్యక్తి చెప్పగలడు.



అదేవిధంగా అల్లాహ్ (త) తన ధర్మాన్ని పరిపూర్తి చేసాడని గట్టినమ్మకం కలిగి ఉండాలి.

**అల్లాహ్ ఆదేశం :–**

﴿اَلْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِيْنَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِيْ وَرَضِيْتُ لَكُمُ الإِسْلاَمَ دِيْناً﴾ (المائدة:٣)

ఈనాడు నేను మీకోసం మీధర్మాన్ని పరిపూర్ణం చేసాను. మీ కోసం నా అనుగ్రహాన్ని పూర్తిగా నెరవేర్చాను. మీక్షేమం కోసం ఇస్లామ్‌ను మీ జీవనవ్యవస్థగా ఆమోదించాను. (3-5)

**ప్రియ సోదరులారా!** ఇప్పుడు ఈ ధర్మంలో హెచ్చుతగ్గులు చేయడానికి దాని ఏ ఆదేశాన్ని రద్దు చేయడానికి ఎటువంటి అధికారమూ లేదు. నిజం చెప్పాలంటే ఇది ఒక పరిపూర్ణమైన ధర్మం, ఎటువంటి సంస్కరణ అవసరం లేని ధర్మం.

అదే విధంగా ప్రవక్త (స) ఏపనిని ఏవిధంగా చేయాలని, ఎప్పుడు చేయాలని, ఎలా చేయాలని ఆదేశించారో, ఆచరించి చూపారో ఆదేవిధంగా, అప్పుడే ఆచరించాలి

**అల్లాహ్ (త) ఆదేశం :–**

﴿يَا أَيُّهَا الَّذِيْنَ آمَنُوْا لاَ تُقَدِّمُوْا بَيْنَ يَدَيِ اللّٰهِ وَرَسُوْلِهِ وَاتَّقُوْا اللّٰهَ ، إِنَّهُ سَمِيْعٌ عَلِيْمٌ﴾ (الحجرات:١)

ఓ విశ్వాసులారా! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త విషయంలో మీరు మితి మీరి ప్రవర్తించకండి. అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ అన్ని వినేవాడూ, సర్వమూ ఎరిగినవాడూను. (1-49)

**మిత్రులారా!** ఇప్పుడు ఎవరైనా ఏకార్యమైనా ప్రవక్త (స) తెలిపిన సమయం, పద్ధతి, సంఖ్యకు వ్యతిరేకంగా ఆచరిస్తే అది మితిమీరి ప్రవర్తించడమే కాక ప్రవక్త(స)ను అగౌరవపరచడం కూడా అవుతుంది అదేవిధంగా ప్రవక్త (స) పలకని వాటిని ప్రవక్త (స)కు అంటగట్టిన వాడి నివాసం నరకం అవుతుంది.

**ప్రవక్త (స) ఉపదేశం :–**

﴿مَنْ كَذَبَ عَلَيَّ مُتَعَمِّداً فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ﴾". (مسلم).

ఉద్దేశ్యపూర్వకంగా నాపై అసత్యం పలికిన వాడు నరకంలో తన నివాసం ఏర్పరచుకోవాలి. (ముస్లిమ్)

ఇబ్నెమాజ ఉల్లేఖనలో ఇలా ఉంది.

﴿مَنْ تَقَوَّلَ عَلَيَّ مَا لَمْ اَقُلْ فَلْيَتَبَوَّا مَقْعَدَهُ مِنَ النَّارِ﴾

నేను పలకని దాన్ని నాకు అంటగట్టిన వాడు తననివాసాన్ని నరకంలో ఏర్పరచుకోవాలి.

**ముస్లిమ్ సోదరులారా!** ప్రవక్త(స) పై అసత్యాన్ని అంటగట్టిన వాడికి ఈ గతి పడితే, మరి అసత్యాన్ని అచరించే వాడికి ఏం గతి పడుతుందో ఊహించారా? ఈ నేరాన్ని అసత్య హదీ సులపై నెట్టి తప్పించుకోగలడా? తెలివి, బుద్ధి గల ప్రతి వ్యక్తి దీన్ని అర్థం చేసుకోగలడు. ప్రవక్త(స) అనుచరులను అనుసరించే వ్యక్తి, వారి పద్ధతిని పాటించే వ్యక్తి ప్రవక్త (స), అతని అనుచరుల విధానాన్ని హెచ్చుతగ్గులు చేయకుండా ప్రవర్తించే వ్యక్తి రుజుమార్గం, సాఫల్యం పొందగలడని అనడంలో ఎంత మాత్రం సందేహంలేదు.

**అల్లాహ్ (త) ఆదేశం :-**

﴿فَإِنْ آمَنُوْا بِمِثْلِ مَا آمَنْتُمْ بِهِ فَقَدِ اهْتَدَوْا وَإِنْ تَوَلَّوْا فَإِنَّمَا هُمْ فِيْ شِقَاقٍ فَسَيَكْفِيْكَهُمُ اللّٰهُ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ﴾ (البقرہ:۱۳۷)

మీరు విశ్వసించినట్లు వారూ విశ్వసిస్తే, అప్పుడు వారు ధర్మమార్గంలో ఉన్నట్లు. ఒక వేళ వారు దీనికి వ్యతిరేకత చూపితే, కేవలం శతృత్వంవల్లే మంకుపట్టు పడుతున్నారన్నది వాస్తవం. అయితే వారి బారి నుండి మిమ్మల్ని రక్షించడానికి అల్లాహ్ చాలు. ఆయన అన్ని వినేవాడు, అన్ని తెలిసినవాడూను. (137-2)

**సోదరులారా!** అల్లాహ్ (త) ఈ వాక్యంలో ప్రవక్త సహచరులను ఉద్దేశించి ఓ ప్రవక్త అనుచరులారా! ఇతరులు కూడా మీలా విశ్వసిస్తే, రుజుమార్గం పొందగలరు. ఒక వేళ వారి పద్ధతిని తిరస్కరిస్తే విభేదాల సూడి గుండంలో చిక్కుకుంటారు, అంతే కాక వారు చేసిన పుణ్యమంతా వ్యర్థమై నాశనమవుతుంది వివేకవంతులారా! మీరు షాబాన్ మాసం గురించి మీ పరిసరాలను పరీక్షించండి. మన ఆచరణ ప్రవక్త (స) అనుచరుల ఆచరణలా ఉందా? మన ప్రవర్తన వారిలా ఉందా? అనే విషయాలను గమనించండి. షాబాన్ మాసంలో వారి ప్రవర్తన ఎలా ఉండేది? మన ప్రవర్తర ఎలా ఉంది? పరికించండి.



షాబాన్ మాసం గురించి కొన్ని ప్రమాణికహదీసులు క్రిందఇవ్వబడ్డాయి :-

﴿كَانَ رَسُوْلُ اللّٰهِ ﷺ يَصُوْمُ حَتّٰى نَقُوْلَ لَايُفْطِرُ، وَيُفْطِرُ حَتّٰى نَقُوْلَ لَايَصُوْمُ، وَمَا رَاَيْتُ رَسُوْلَ اللّٰهِ ﷺ اسْتَكْمَلَ صِيَامَ شَهْرٍ إِلَّا رَمَضَانَ، وَمَا رَاَيْتُهُ اَكْثَرَ صِيَاماً مِنْهُ فِيْ شَعْبَانَ﴾ (متفق علیہ)

★ అయిషహ్ (ర) ఉల్లేఖన:- ఆమె ఇలా అన్నారు. ప్రవక్త(స) ఉపవాసాలు ప్రారంభించి పాటిస్తూ ఉంటారు. అది చూచి మేము ఇక ప్రవక్త(స) ఉపవాసాలు ముగించరని భావిస్తాము. అయితే ప్రవక్త (స) ఉపవాసాలు వదులుతూ పోతారు అది చూచి మేము ప్రవక్త (స) ఇక ఉపవాసాలు పాటించరు అని భావిస్తాము. ప్రవక్త (స) రమజాన్ తప్ప ఇతర ఏసమాసాలోనూ నెలంతా ఉపవాసాలు పాటించటం నేను చూడలేదు. అదేవిధంగా షాబాన్‌లో అధిక ఉపవాసాలు పాటించినట్లు ఇతర ఏనెలలోనూ పాటించటం నేను చూడలేదు.

﴿مَا رَاَيْتُ النَّبِيَّ ﷺ يَصُوْمُ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ إِلَّا شَعْبَانَ وَرَمَضَانَ﴾ (احمد، نسائی، ترمذی، طحاوی)

★ **ఉమ్మె సల్మా(ర) ఉల్లేఖన :-** ఆమె ఇలా అన్నారు. నేను ప్రవక్త (స) ను షాబాన్, రమజాన్‌లలో ఏకధాటిగా ఉపవాసాలు పాటించినట్లు ఇతర ఏ రెండు నెలల్లోనూ చూడలేదు.

(అహ్మద్, నసాయి, తిర్మిజి, తహావీ)

﴿ذَاكَ شَهْرٌ يَغْفُلُ النَّاسُ عَنْهُ بَيْنَ رَجَبَ وَرَمَضَانَ، وَهُوَ شَهْرٌ تُرْفَعُ فِيْهِ الْأَعْمَالُ إِلَىٰ رَبِّ الْعَالَمِيْنَ فَاُحِبُّ اَنْ يُرْفَعَ عَمَلِيْ وَاَنَا صَائِمٌ﴾ (احمد، نسائی)

★ **ఉసామాబిన్ జైద్ (ర) ఉల్లేఖన :-** నేనిలా అన్నానని వారన్నారు" ఓ అల్లహ్ ప్రవక్తా! మీరు షాబాన్‌లో అధికంగా ఉపవాసాలు పాటించినట్లు ఇతర ఏనెలలోనూ నేను చూడలేదు అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) రజబ్ మరియు రమజాన్‌లకు మధ్య ఉన్న ఈ నెలలో ప్రజలు అశ్రద్ధకు గురవుతారు. షాబాన్ ఎలాంటి నెలంటే ఇందులో కర్మలు దేవుని సన్నిధిలో సమర్పించ బడతాయి అందువల్ల ఉపవాస స్థితిలో నా కర్మలు సమర్పించబడాలని నేను కోరుకుంటున్నాను. అని సెలవిచ్చారు. (అహ్మద్, నసాయి,)

**మిత్రులారా!** ఈ ప్రామాణిక హదీసులను మరోసారి శ్రద్ధగాచదవండి ఇందులో

షాబాన్ 15వ తేదీ గురించి ఎలాంటి ప్రత్యేకత లేదు. ఇందులో కేవలం ప్రవక్త (స) అధికంగా ఉపవాసాలు పాటిస్తారని మాత్రమే ఉంది. చూచే వారు ప్రవక్త (స) నెలంతా ఉపవాసాలు పాటిస్తారని అనుమానించే విధంగా ఉండెది.

ఇప్పుడు షాబాన్ లేక షాబాన్ 15వ తేది ప్రత్యేకతను అసత్యమైన బలహీనమైన హదీసులద్వారా నిరూపించడం ఎంతమాత్రం ధర్మంకాదు.

﴿شَعْبَانَ لِتَعْظِيْمِ رَمَضَانَ، قَالَ: فَاَىُّ الصَّدَقَةِ اَفْضَلُ؟ قَالَ: اَلصَّدَقَةُ فِىْ رَمَضَانَ﴾''

1. **అనస్ (ర) ఉల్లేఖన :-** రమజాన్ తర్వాత ఏనెలలో ఉపవాసం ఉత్తమ మైనదని ప్రవక్త (స)ను ప్రశ్నించడం జరిగింది ధానికి ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు. "రమజాన్‌కు స్వాగతంగా షాబాన్ ఉపవాసం." మళ్ళీ ఇలా ప్రశ్నించడం జరిగింది "ఏనెలలో దాన ధార్మాలు చేయడం ఉత్తమం? దానికి ప్రవక్త (స) రమజాన్‌లో దాన ధర్మాలు చేయడం ఉత్తమం?

దీన్ని తిర్‌మిజి, తహావీ, బగ్‌వీ ఉల్లేఖించారు. అయితే ఇబ్నుల్ జౌజీ దిన్ని పేర్కొన్న తర్వాత ఇది సత్యమైన హదీసు కాదని తీర్మానించారు.

﴿إِنَّ اللّٰهَ تَبَارَكَ وَتَعَالَىٰ يَنْزِلُ لَيْلَةَ النِّصْفِ مِنَ شَعْبَانَ إِلَىٰ سَمَاءِ الدُّنْيَا فَيَغْفِرُ لِأَكْثَرِ مِنْ عَدَدِ شَعْرِ غَنَمِ كَلْبٍ﴾

2. **ఆయిషహ్(ర) ఉల్లేఖన :-** ఆమె ఇలా అన్నార్రు ఒకరాత్రి నేను ప్రవక్త(స)ను పడకపై లేకపోవటం గమనించాను. అయన్ని వెదకటానికి బయలు దేరాను. ఆయన్ను బఖీ శ్మశానంలో చూసాను. నన్ను ఉద్దేశించి ప్రవక్త(స) నేను అల్లాహ్, ఆయన ప్రవక్త హింసకు గురి చేస్తారని భావిస్తున్నావా? అని అన్నారు. అప్పుడు నేను ఇలా అన్నాను. ఓ అల్లాహ్ ప్రవక్తా! ఇతర భార్యలవద్దకు మీరు వెళ్ళారని భావించాను. అప్పుడు ప్రవక్త(స) ఇలా అన్నారు. **అల్లాహ్** షాబాన్15వ తేదీన ప్రపంచ ఆకాశం పై అవతరిస్తాడు. కల్బ్‌వర్గం మేకల వెంట్రుకల **కంటే అధికసంఖ్యలో** అల్లాహ్ (త) ప్రజల్ని క్షమిస్తాడు. అని సెలవిచ్చారు.

దీన్ని ఇమామ్ బుఖారీ అసత్యమైన హదీసుగా తీర్మానించారు. అదేవిధంగా ఇమామ్ దారుఖుతునీ ఇదినమ్మదగ్గది కాదని తీర్మానించారు.

﴿إِنَّ اللّٰهَ لَيَطَّلِعُ فِىْ لَيْلَةِ النِّصْفِ مِنْ شَعْبَانَ فَيَغْفِرُ لِجَمِيْعِ خَلْقِهِ، إِلَّا لِمُشْرِكٍ اَوْ مُشَاحِنٍ﴾

3. **అబూమూసా అష్అరీ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. అల్లాహ్ (త) షాబాన్ 15వ తేదీన తన దాసులను తొంగి చూస్తాడు. అవిశ్వాసిని, కవటాకారిని తప్ప మిగతా వారందరినీ క్షమించి వేస్తాడు. దీన్ని బవాసీరీ అసత్య, కల్పిత హదీసుగా తీర్మానించారు.

﴿إِذَا كَانَتْ لَيْلَةُ النِّصْفِ مِنْ شَعْبَانَ فَقُوْمُوْا لَيْلَهَا وَصُوْمُوْا نَهَارَهَا، فَإِنَّ اللّٰهَ يَنْزِلُ فِيْهَا لِغُرُوْبِ الشَّمْسِ اِلَىٰ سَمَاءِ الدُّنْيَا فَيَقُوْلُ: اَلَا مِنْ مُسْتَغْفِرٍ فَاَغْفِرَ لَهُ! اَلَا مُسْتَرْزِقٍ فَاَرْزُقَهُ، اَلَا مُبْتَلَىً فَاُعَافِيَهُ! اَلَا كَذَا وَكَذَا، حَتّٰى يَطْلَعَ الْفَجْرُ﴾

4. **అలీ బిన్ అబీతాలిబ్ (ర) ఉల్లేఖన :-** ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. షాబాన్ 15వ తేదీ వస్తే ఆరాత్రి జాగరణ చేయండి. పగలు ఉపవాసం పాటించండి. ఎందుకంటే ఆరోజు అల్లాహ్ (త) సూర్యాస్తమయం తరువాత ప్రపంచ ఆకాశం పై అవతరించి ఇలా ఆదేశిస్తాడు. క్షమాపణ కోరేవారెవరైనా ఉన్నారా? నేను క్షమించడానికి, ఆహారం కోరే వారెవరైనా ఉన్నారాః నేను ఆహారం ప్రసాదించడానికి, ఆపదల్లో చిక్కుకున్నవారెవరైనా ఉన్నారా? నేను వారిఆపదలు తొలగించి క్షేమం ప్రసాదించడానికి ఎవ్వరైనా ఉన్నారా? ఎవ్వరైనా ఉన్నారా? అని పలుకుతూ ఉంటాడు చివరికి ప్రాతఃకాలం ఉదయిస్తుంది.

దీన్ని ఇబ్నెమాజ ఉల్లేఖించారు. ఈహదీసులో ఉన్న ఇబ్నె అబీ సబ్ర హదీసులను కల్పించేవాడు. ధార్మికపండితులు దీన్ని అసత్య హదీసుగా తీర్మానించారు.

<u>క్రిందిహదీసుల్లో :-</u>

1. ﴿رَجَبُ شَهْرُ اللّٰهِ وَشَعْبَانُ شَهْرِىْ وَرَمَضَانُ شَهْرُ اُمَّتِىْ﴾

రజబ్ అల్లాహ్ నెల, షాబాన్ నా నెల, రమజాన్ నా అనుచరసంఘం నెల.

ఈ హదీసు ఉల్లేఖన కర్తల్లో ఒకరైన అబూబకర్ నఖ్ఖాష్‌హదీసులను కల్పించే వాడు చాలామంది ధార్మిక పండితులు దీన్ని కల్పిత హదీసుగా తీర్మానించారు.

2. ﴿يَا عَلِيُّ مَنْ صَلَّى مِائَةَ رَكْعَةٍ فِي لَيْلَةِ النِّصْفِ مِنْ شَعْبَانَ يَقْرَأُ فِي كُلِّ رَكْعَةٍ بِفَاتِحَةِ الْكِتَابِ وَقُلْ هُوَ اللَّهُ أَحَدٌ عَشْرَ مَرَّاتٍ، يَا عَلِيُّ مَا مِنْ عَبْدٍ يُصَلِّي هٰذِهِ الصَّلَوَاتِ إِلَّا قَضَى اللَّهُ عَزَّ وَجَلَّ لَهُ كُلَّ حَاجَةٍ طَلَبَهَا تِلْكَ اللَّيْلَةَ﴾

ఓ అలీ! ఎవరైతే షాబాన్ 15వ తేదీన 100 కాతులు, ప్రతిరకాతులో సూరహ్ ఫాతిహా, సూరహ్ ఇఖ్లాస్ పదిసార్లు చదువుతారో, ఓ అలీ! వీటిని చదవే వారెవరూ ఉండరు. కాని వారి అవసరాలను, ప్రార్ధనలను అల్లాహ్ (త) వెంటనే స్వీకరిస్తాడు.

దీన్ని ఇబ్నుల్ జౌజీ కల్పిత హదీసుగా తీర్మానించారు. వీరే కాక అనేకమంది పండితులు కూడా దీన్ని కల్పిత, అసత్యహదీసుగా తీర్మానించారు.

3. ٣۔ حدیث ﴿مَنْ صَلَّى لَيْلَةَ النِّصْفِ مِنْ شَعْبَانَ ثِنْتَيْ عَشْرَةَ رَكْعَةً يَقْرَأُ فِي كُلِّ رَكْعَةٍ قُلْ هُوَ اللَّهُ أَحَدٌ ثَلَاثِينَ مَرَّةً لَمْ يَخْرُجْ حَتَّى يَرَى مَقْعَدَهُ مِنَ الْجَنَّةِ﴾

షాబాన్15వ తేదీన12 రకాతులు, ప్రతి రకాతులో సూరతుల్ ఇఖ్లాస్ 30 సార్లు పఠించి నమాజ్ ఆచరించిన వారు నమాజ్ ముగించక ముందే స్వర్గంలోని తన స్ధానాన్ని చూసుకుంటారు. ఈ హదీసును ఇబ్నుఖయ్యూమ్, సుయూతీ, ఇబ్నుల్ జౌజీ కల్పితంగా తీర్మానించారు.

**నా మిత్రులారా!** ఇటువంటి అసత్య, కల్పిత హదీసులను విశ్వసిస్తూ ఇండియలో పండుగలు, మీలాద్‌లు, దీపాలు, మరణించిన వారి ఆత్మలకు నైవేద్యాలు, వేడుకలు జరుపుకోవటం జరుగుతుంది. ఇది ఎంతవరకు సత్యం? ఇవన్నీ ఎలా ప్రరంభమయ్యాయి? ఎవరు ప్రారంభించారు ఎప్పుడు ప్రారంభించారు? దీన్ని గురించి ఈక్రింద పేర్కొంటున్నాము. ఇస్లాంలో వీటికి ఉన్న స్ధానం ఏమిటి? ముస్లిములు ఎవరిని అనుకరిస్తున్నారు. ప్రవక్త(స) నా లేక ఒక సామాన్య వ్యక్తినా లేకా ఇతర మతస్తులనా? అంతా తెలిసిపోతుంది.

﴿إِنَّا أَنزَلْنَاهُ فِي لَيْلَةٍ مُّبَارَكَةٍ ۚ إِنَّا كُنَّا مُنذِرِينَ، فِيهَا يُفْرَقُ كُلُّ أَمْرٍ حَكِيمٍ﴾ (الدخان: ٣ تا ٤)

మేము దానిని ఎంతో మేలైన, అత్యంత శుభకరమైన రాత్రిలో అవతరింపజేసాము. మేము ప్రజలను హెచ్చరించ గోరుతున్నాము. ఈ రాత్రిలోనే ప్రతి విషయానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోబడతాయి. (3,4-44)



**షబె బరాత్ పండుగ ప్రారంభం :-** ఇక్రమ వ్యాఖ్యానంలో ఈ రాత్రి అంటే షాబాన్ 15వ రాత్రి అని ఉంది. ఇందులో సంవత్సరానికి సంబంధించిన నిర్ణయాలన్ని తీసుకోబడుతాయి. మరణించేవారి, బ్రతకవలసినవారి చివరికి హజ్ చేసే వారి పేర్లు కూడా వ్రాయబడతాయి ఇప్పుడు అందులో హెచ్చుతగ్గులు ఎంత మాత్రం సాధ్యం కావు.

﴿شَهْرُ رَمَضَانَ الَّذِي أُنزِلَ فِيهِ الْقُرْآنُ﴾ (البقرہ: ١٨٥) ﴿إِنَّا أَنزَلْنَاهُ فِي لَيْلَةِ الْقَدْرِ﴾

అయితే ధార్మిక పండితుల వద్ద లైలతుల్ ఖద్ర్ అంటే షబెబరాత్ కాదు. మరోచోట ఖుర్‌ఆన్ అవతరించ బడిన నెల రమజాన్ నెల అని పేర్కొనడం జరిగింది మరోచోట మేము ఖుర్ ఆన్ ను షబెఖద్ర్‌లో అవతరింపజేసాము అని ఉంది. అయినా దిన్ని ప్రజలు షాబాన్ 15 తేది రాత్రి గాభావిస్తున్నారు. దీనికి షబెబరాత్ అని అంటారు. ఎటువంటి ధార్మిక, దైవగ్రంధ, ఆధారాలు లేకుండా దిన్ని విశ్వసించడం, ప్రామాణిక హదీసులను, ఖుర్‌ఆన్ ఉపదేశాలను ఉల్లంఘించడం మహా పాపం, మహానేరం.

ధార్మిక మహా పండితులందరూ లైలతుల్ ఖద్ర్ అంటే షబెఖద్ర్‌గా భావిస్తున్నారు. ఎందుకంటే ఇది షాబాన్ 15 వ రాత్రి ఎంతమాత్రం కాజాలదు. అల్లాహ్ (త) కూడా మేము దీన్ని రమజాన్‌లోనే అవతరింప జేసామని సెలవిస్తున్నాడు. ఇంత గొప్పసాక్ష్యం ఉన్నప్పటికి రమజాన్‌లోని రాత్రి కాకుండా మరోరాత్రి అయిఉంటుందని భావించే వ్యక్తి అల్లాహ్ పై అసత్యాన్ని అంటగట్టాడు. అంతేకాక షాబాన్ 15వ తేదీ గురించి ఎటువంటి ప్రామాణిక హదీసు లేదు దాన్ని గురించి ఏవిధమైన ప్రత్యేకతా లేదు.

**హాఫిజ్ ఇబ్నె రజబ్ వివరణ :-** షాబాన్ 15వ తేదీ రాత్రి సిరియా ప్రజల్లోని ఖాలిద్ బిన్ మాదాన్, మక్‌హూల్, లుఖ్మాన్ బిన్ ఆమిర్ మొదలైన వారు చాలా అధికంగా ప్రార్ధనలు చేసే వారు వీరి నుండే ఇతరులు ఈ రాత్రి ప్రాముఖ్యతను, గొప్ప తనాన్ని పొందారు ఈ విషయంలో ఇస్రాయీలీ ఉల్లేఖనలు కూడా అంది ఉన్నాయి. అతరువాత ఈ రాత్రి గురించి ప్రజలో విబేధాలు ఏర్పడ్డాయి. కొందరు దీని ప్రాముఖ్యతను, ప్రాధాన్యతన్ను సమ్మతించారు. మరి కొందరు తిరస్కరించారు.

సారాంశం ఏమిటంటే షాబాన్ 15వ రాత్రి మస్జిదుల్లో ప్రార్థనలు, ఆరాధనలు మొదలైన వాటి కొరకు ఏకం కావడం ఎంత మాత్రం ధర్మం కాదని ధార్మిక పండితుల అభిప్రాయం, దీన్ని గురించి సమావేశాలు సభలు ఏర్పాటు చేయడం దీనికి పండుగ రూపం ఇవ్వడం ఇవన్నీ ధర్మంలో కల్పితం అవుతుంది. కల్పితం బిద్ అత్ అవుతుంది బిద్ అత్ నరకంలోనికి తీసుకొని పోతుంది.

షాబాన్ 15వ రాత్రి గురించి ఎటువంటి ప్రామాణిక సాక్షాధారాలు లేవు అంతే కాక ప్రవక్త (స) ఈ రాత్రి లో ఆరాధించినట్లు, ప్రార్థించినట్లు జాగరణ చేసినట్లు కూడా ఎటువంటి ఆధారం లేదు. ప్రవక్త (స) చేయలేదు, ఆయన అనుచరులు చేయలేదు. ఆతరువాత తరం వారూ చేయలేదు. షాబాన్ 15వ తేదీ రాత్రిని పాటించేవారి వద్ద ఎటువంటి ప్రామాణిక సాక్షా ధారాలు లేవు. అంటే ఇది ధర్మంలో కల్పితం అన్నమాట, ఖుర్ అన్, హదీసులకు కల్పితానికి ఎటువంటి సంబంధం లేదు ఖుర్ఆన్ హదీసులు స్వర్గంలోనికి తీసుకోని పోతాయి. కల్పితం (బిద్అత్) నరకంలోనికి తీసుకొని పోతుంది. దీన్ని గురించి ఒక్క ప్రామాణిక హదీసు కూడా లేదు.

**షేఖ్ అబ్దుల్ అజీజ్ బిన్ బాజ్ అభిప్రాయం :-** షాబాన్15వ రాత్రి గురించి అనేక అసత్య, బలహీనమైన హదీసులు ఉన్నాయి వాటిని అనుసరించడం ఎంతమాత్రం ధర్మ సమ్మతం కాదు. దీన్ని గురించి వచ్చిన హదీసులన్ని కల్పిత, అసత్యహదీసులు.

బుఖారీ, ముస్లిమ్‌లో ఒక ప్రామాణిక హదీసు ఇలా ఉంది. అల్లాహ్ (త) ప్రతి రాత్రి చివరిజాములో ప్రాపంచిక ఆకాశం పై అవతరిస్తాడు. ఇంకా ఇలా అంటాడు. "నన్నెవరు పిలుస్తారు నేను వారి పిలుపు వినడానికి, నన్ను ఎవరు అడుగతారు నేను వారికి ప్రసాదించటానికి, ఎవరునన్ను క్షమపణ కోరుతారు నేను వారిని క్షమించడానికి." అంటే అల్లాహ్ (త) తన దాసులను తొంగి చూడటం వారికి ప్రసాదించటం, క్షమించటం ప్రతి రాత్రి జరుగుతూ ఉంటుంది. దీనికి ఒక ప్రత్యేక రాత్రి ఒక ప్రత్యేక దినం అవసరం లేదు.

షాబాన్ 15వ రాత్రిని పాటించే వారు, దీన్ని సమర్థించేవారు దీని పట్ల అసహ్యం



వ్యక్తంచేయని వారి వద్ద ఎటువంటి సాక్షధారాలు లేవు. అయితే దీన్ని తిరస్కరించే, వ్యతిరేకించే, ఖండించే వారి వద్ద మాత్రం ప్రామాణికమైన ఇస్లాం చట్టం ఉంది.

﴿مَنْ عَمِلَ عَمَلاً لَيْسَ عَلَيْهِ أمْرُنَا فَهُوَ رَدٌّ﴾ (مسلم)

**ప్రవక్త (స) ఉపదేశం :-** మా ఆదేశాల్లోని లేని దాన్ని ఆచరిస్తే అది తిరస్కరించ బడుతుంది. (ముస్లిమ్) ఈ హదీసులో ప్రవక్త (స) ధర్మం విషయంలో కల్పితాలను అనుసరించవద్దని, వాటికి దూరంగా ఉండమని హెచ్చరించడం జరిగింది.

**రాత్రి ఆరాధనలు ఎలాప్రారంభమయ్యాయి:-** ముఖద్దసీ ఇలా అంటున్నారు. మా ఊరు బైతుల్ ముఖద్దస్‌లో "సలాతుర్రగాయిబ్" సలాతుషాబాన్" అనే మూఢాచారాలేవీ ఉండేవి కావు. సలా తుషాబాన్ అసే ది మాప్రాంతంలో అన్నిటికంటే ముందు 448 హిజ్రీలో ప్రారంభమయింది. క్రమక్రమంగా ఈ కల్పిత ఆరాధన ఇస్లాంలో చోటు చేసుకుంది. ఈ విధంగా ఇది ఇస్లాం చిత్రాన్ని మార్చి వేసింది. ఈ నమాజున్ను అస్సలాతుల్ అల్ఫి య్యతు అని అనే వారు. అంటే 100 రకాతులనమాజు, ప్రతి రకాతులో 10 సార్లు సూరే ఇఖ్లాస్ ఈ విధంగా సూరే ఇఖ్లాస్ 1000 సార్లు అయిపోతుంది.

ధార్మిక పండితులందరూ షాబాన్15న చదివే ఈ నమాజును కల్పితం (బిద్అత్) అని ఏకగ్రీవంగా తీర్మానించారు. దీన్ని ప్రవక్త (స) గానీ, ఆయన అనుచరులు గానీ, ఆతరువాతి ధార్మిక పండితులు గానీ, ఇమాము అబూహనీఫా గానీ, మాలిక్ గానీ, షాఫయీగానీ, అహ్మద్ గానీ, సౌరీగానీ మొదలైన వారు ఎవరూ దీన్ని ఆచరించలేదు అంతేకాక దీన్ని గురించి వచ్చిన వార్తలు, విశేషాలు, హదీసులు అన్నీ అసత్యాలు, కల్పితాలే.

**వివేకవంతులారా!** పై వివరాల ద్వారా షాబాన్ 15 వ రాత్రి గురించి అనేక వాస్తవాలు మనకు తెలిపి పోయాయి. భారత్ పాకిస్తాన్‌లలో ప్రజలు ప్రతి సంవత్సరం ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. సూర్యా స్తమయానికి ముందే మస్జిదుల్లో చేరడం ప్రారంభిస్తారు. వీరిలో చాలా మంది ఫర్జ్ నమాజు చదవని వారు కూడా ఉంటారు వీరు ఫర్జ్ నమాజ్ కంటే ఈ రాత్రికే అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఈ రాత్రి ఆరాధనల వల్ల తాము

చేసిన పాపాలన్ని సమసిపోతాయని భావిస్తారు. వారి సమస్యలు, కష్టాలు, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని భావిస్తారు.

**మిత్రులారా!** ఇప్పుడు మేము ఈ మూఢాచారాలను, బిద్ అత్‌లను కల్పిత క్రియలను సంక్షిప్తంగా పేర్కొంటున్నాము. మన ముస్లిమ్ సోదరులు వీటిని ధర్మకార్యాలుగా భావించి ఆచరిస్తున్నారు. వీటికి పుణ్యం లభించడానికి బదులు వీటిని త్రిప్పి కోట్టటం జరుగుతుంది. అంటే పుణ్యం లభించక పోగా పాపం చుట్టు కొని దైవాగ్రహానికి గురవుతారు.

1. షబెబరాఅత్‌ను పండుగా భావించి నూతన వస్త్రాలకు, ఇంటి అలంకరణకు డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేస్తారు. తమ సంపాదనను వృధాచేస్తారు. వీటికీ ఇస్లామ్‌కీ ఎటువంటి సంబంధమూ లేదు. వృధా చేస్తున్న ఈధనాన్ని ధార్మిక సత్కార్యాల్లో ఖర్చు చేయడం సాధ్యం కాదా?

2. తమ కుటుంబానికి సంబంధించిన మృతుల కొరకు వారి ఇష్టమైన వంటకాలు, తిన బండారాలు, మిఠాయిలు, హల్వాలు, ఇతర పదార్థాలను సమర్పించటం ఇంట్లో ప్రత్యేక స్థానాల్లో ఉంచటం, వారి ఆత్మలు వచ్చి వాటిని తింటాయని భావించటం, ఈ మూఢనమ్మకాలు, ఆచారాలు అతి భయంకరమైనవి, హద్దులేనివి. ఎందుకంటే మంచి ఆత్మలు ఇల్లియ్యిన్‌లో, చెడ్డ ఆత్మలు సిజ్జీన్‌లో ఉంటాయి. అవి వాటి హద్దులను దాటి భూలోకానికి రావటం దైవత్వానికి ఛాలెంజ్ చేయడం కాదా? లేక ఇల్లియ్యీన్, సిజ్జీన్‌లలో నియుక్తులై ఉన్న దైవదూతలను ఆత్మలు అధిగమించగలవా? ఎంతమాత్రం కాదు.

3. ఇళ్ళల్లో, ఇళ్ళపై, గృహాల్లో, మస్జిదుల్లో, చెట్లపై, శ్మశానాల్లో దీపాలు వెలిగించటం, దీపాలతో అలంకరించటం, టపాకాయలు కాల్చటం, ప్రదర్శించటం, రాత్రంతా ఆటపాటల్లో, వినోదాల్లో, బాతాకానీల్లో జాగరణ చేయటం, ఇవన్ని ముస్లిమేతరుల, గ్రంథ ప్రజల పండుగల్లా లేవు? ఇస్లాం వీటికి ఎంత మాత్రం అనుమతించదు.

4. ప్రజలు మస్జిదుల్లో చేరి 100 రకాతులు పైన పేర్కొన్న విధంగా ఆచరించటం, షబెబరాత్ పేరుతో సభలను ఏర్పాటు చేయటం, నిర్వహించటం, మొగటి సారి అధిక జీవితాన్ని ప్రసాదించమని, రెండవసారి కష్టాలను గట్టెక్కించమని, బీదరికం నుండి కాపాడమని వేడుకోవటం, ప్రార్థించటం మొదలైనవన్ని స్వయం కల్పిత ఆచారాలు, ముఢాచారాలు. ఇస్లాం వీటికి ఎంత మాత్రం అనుమతి ఇవ్వదు. ఈ ముఢాచారాలకు బదులు రాత్రి చివరి జాము, శుక్రవారం, రమజాన్ నెల, ప్రత్యేకంగా ఉపవాసం విరమించే సమయం, రమజాన్ చివరి దశ, అరఫాత్‌దినం, ఆషూరాదినం, ఈ దుల్ ఫిత్ర్ ఈదుల్ అజ్‌హా రాత్రులు, మెదలైన వాటిని ప్రత్యేక ప్రార్థనల కోసం, వేడుకోలు కోసం ఇస్లాం నియమబద్ధం చేసింది. ఈ ప్రజలు మరి వీటిద్వారా లాభం పొందరెందుకు?

5. మస్జిదుల్లో గ్రూపులుగా కూర్చోవటం, ప్రతి గ్రూపుకు ఒక నాయకోడిని నియమించటం, అన్ని గ్రూపుల ప్రజలు అతన్ని అనుసరించటం, అనేక వచనాలను మధురమైన స్వరంతో, గానంగా పఠిస్తూ ఉండటం, అది విన్న వారికి పాటలు పాడుతూ ఉన్నట్లు, ఇస్లాం ధర్మాన్ని అవుతుందా? ధార్మిక పద్ధతి అవుతుందా? ఎంతమాత్రం కాదు.

6. ఈ రాత్రి స్త్రీలు ఆకర్షణీయమైన వస్త్రాలు ధరించి, అలంకరించుకొని సమాధులను దర్శించటానికి వెళ్తారు. ఇటువాస్తవం ఏమిటంటే ఇస్లాం స్త్రీలు సమాధులను దర్శించటాన్ని నిషేధించింది. ఒక్కోసారి స్త్రీలు అర్ధనగ్న వస్త్రాలు ధరించి విచ్చలవిడిగా పురుషుల ముందు తమ అందచందాలను ప్రదర్శించటం జరుగుతుంది. ఆసమయంలో భర్తల, తండ్రుల, సోదరుల పౌరషం ఎక్కడికి పోతుందో ఆ భగవంతుడికే తెలియాలి.

7. కొందరు మృతుని తలవద్ద ఒక కర్రను పాతిపెట్టి, ఆ కర్రకు దుస్తులు తొడిగిస్తారు. ఒక వేళ ఆమృతుడు పుణ్యాత్ముడైతే అతని ముందు తను కష్టాలను విన్నవించుకుంటారు. ఆపదలు, కష్టాలు దూరం చేయిమని ప్రార్థిస్తారు. ఒకవేళ మృతుడు దగ్గరి బంధువు అయితే అతనితో మాట్లాడుతారు. అతను మరణించిన తరువాత విషయాలను గురించి అతనికి తెలుపుతారు. ఒక వేళ మృతుడు భర్తలేక భార్య అయితే అక్కడ కూర్చోని ఏడుస్తారు. అతని లేక ఆమె పట్ల తమ మనసులో ఉన్న ప్రేమను వలక పోస్తారు. విచారాన్ని వ్యక్తం చేస్తారు. వీరి ఈ మాటలు మృతులు వింటాయా? ఒకవేళ వాళ్ళు వింటే మరి వాళ్ళు మృతులెలా అవుతారు?

8. మూర్ఖులు ఇటువంటి మూఢాచారాలద్వారా, మూఢవిశ్వాసాల ద్వారా షబెబరాత్‌లోని, మస్జిదుల్లో ప్రార్థనలు చేసి దైవసాన్నిహిత్యాన్ని పొందటానికి ప్రయత్నిస్తున్నారు. మూఢనమ్మకాలద్వారా మూఢవిశ్వాసాల ద్వారా, మూఢాచారాల ద్వారా అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందగలమా? ఎంతమాత్రం ఇది సాధ్యం కాని పని అల్లాహ్ ఆదేశాల ద్వారా, ప్రవక్త (స) సాంప్రదాయాల ద్వారా మనం తప్పకుండా దైవసాన్నిహిత్యాన్ని పొందగలం. ఇది చాలా సులభసాధ్యం.

చివరగా ప్రవక్త (స) ఉపదేశాన్ని పేర్కొంటూ

﴿مَنْ عَمِلَ عَمَلاً لَيْسَ عَلَيْهِ اَمْرُنَا فَهُوَ رَدٌّ﴾:

మా సాంప్రదాయానికి వ్యతిరేకంగా చేసిన కర్మ తిరస్కరించబడుతుంది. (ముస్లిమ్)

నిర్మలమైన మనస్సుతో అల్లాహ్‌ను రుజుమార్గం చూపమని ప్రార్థిస్తే దేవుడు తప్పకుండా ఈ మూఢాచారాలకు, మూఢనమ్మకాలకు దూరంచేసి రుజుమార్గం ప్రసాదిస్తాడు. పశ్చాత్తాప పడి ఇంకెప్పుడు వీటి జోలికి పోనని దృఢ సంకల్పం కలిగి ఉంటే అల్లాహ్ క్రింతం చేసిన పాపాలను క్షమించి పరిశుద్ధపరుస్తాడు. అల్లాహ్ (త) మనందరిని వీటి నుండి కాపాడుగాక!

✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱✱

**MOHAMMED ZAKIR OOMERI**

**0091-9866752878**

- **Telugu Speaker**
- **Religious Teacher**
- **Urdu-Telugu Translator**